పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# యేసు మరియు లాజరు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

మరియ మార్తల సహోదరుడైన లాజరుకు జబ్బు
చేసింది. ఆ రోగము తీవ్రము కాగా లాజరు
మరణించడానికి సిద్ధముగా
ఉన్నాడు. యేసువచ్చి తమ
సహోదరుని బాగుచేయాలని
వారు యేసును పిలిచారు.
బేతనియలోఉన్నఈ
కుటుంబమును యేసు
ఎంతో ప్రేమించాడు.



లాజరు గురించి వినినపుడు యేసు తన శిష్యులతో- "యీ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు" అని చెప్పాడు. తాను బేతనియకు చాలాదూరములో ఉన్నప్పటికి తాను లాజరుకు ఏమిచేయబోతున్నాడో యేసుకు తెలుసు.



తానున్నచోటులోనే యేసు రెండు దినములు గడిపాడు. అప్పుడు ఆయన తన శిష్యులతో చెప్పిన ఒక విషయం శిష్యులను విస్మయమునకు గురిచేసింది. ఆయన వారితో- "లాజరు చనిపోయెను, మీరు నమ్మునట్లు నేనక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను" అని చెప్పాడు. ఈ మాటల అర్థమేమిటి? యేసు ఏం చేయబోతున్నాడు?



యేసు
బేతనియకు వచ్చి
అదివరకే లాజరు నాలుగు
దినములు సమాధిలో
ఉండెనని
తెలిసికొన్నాడు.



మార్త యేసును కలుసుకొనుటకు వెళ్లినపుడు యేసు ఆమెతో- నీ సహోదరుడు మరలా లేచును అని చెప్పాడు. అందుకు మార్త ఆయనతో అంత్యదినమున పునరుత్థానమందు లేచునని యెరుగుదును అని చెప్పింది. లాజరు తిరిగి బ్రతుకుటకు తాను పునరుత్థాన దినము వరకు వేచియుండాలని ఆమె అనుకొంది. కాని యేసు చెప్పిన మాటల యొక్క



అర్థము వేరుగా ఉంది.



"పునరుత్థానమును జీవమును నేనే" అని యేసు మార్తకు చెప్పాడు. "నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును" అని ఆయన చెప్పగా మార్త యేసు మాటలను నమ్మింది. యేసు దేవుని కుమారుడని ఆమెకు తెలుసు, కాని ఆయన ఏలాగు లాజరును బ్రదికించబోతున్నాడు?

లాజరు చనిపోయినందున అందరూ విచారముగా ఉన్నారు. అతని సోదరియైన మరియ కూడా ఏడుస్తూఉంది, ఆమె స్నేహితులు ఆమెను ఓదార్చారు. యేసు కూడా లాజరు విషయమై దుఃఖించాడు.



వారందరితో కలిసి యేసు
లాజరు సమాధి వద్దకు వెళ్ళాడు.
ఒక పెద్దరాయి సమాధిమీద
పెట్టబడింది.



రాయిని తీసివేయమని యేసు చెప్పగా లాజరు సోదరియైన మార్త యేసుతో– ప్రభువా, అతడు చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసన కొట్టునని ఆయనతో చెప్పింది.




వారు సమాధిమీద
ఆ రాయిని
తొలగించినపుడు యేసు
పరలోకమందున్న తండ్రికి
ప్రార్ధించాడు. తాను దేవుడు
పంపగా వచ్చిన వాడనని
చూపుటకు యేసు గొప్ప
అద్భుతమును
చేయబోతున్నాడు.



లాజరూ, బయటికి
రమ్మని యేసు బిగ్గరగా
చెప్పాడు. చనిపోయిన
వానిని యేసు
బ్రదికించబోతున్నాడా
అని అక్కడున్న
వారందరూ ఆశ్చర్యపోయి
ఉండవచ్చు.



అవును,
లాజరు
సమాధినుండి
సజీవుడిగా ప్రేత
వస్త్రములతో
బయటికి
వచ్చాడు.

అతని కట్లను విప్పి పోనిమ్మని
యేసు వారితో చెప్పాడు.





ఎంత సంతోషకరం! వారి దుఃఖము
ఆనందముగా మార్చబడింది. యేసు
తన మాటను నెరవేర్చాడు, ఇప్పుడు
లాజరు సజీవుడు. దేవుని కుమారుడు
(యేసు) మాత్రమే చనిపోయినవాడిని
సజీవునిగా చేయగలిగాడు.

అనేకమంది ఈ అద్భుతమును చూచి ఆయనయందు విశ్వాసముంచారు కాని కొందరు ఆయన శత్రువులైన పరిసయ్యుల యొద్దకు వెళ్లి చెప్పగా వారు చంపుటకు ఆలోచన చేశారు. దీనిని యేసు తెలుసుకొని అక్కడనుండి వెళ్లిపోయాడు.



యేసు మరియు లాజరు

ఈ కథను మనము బైబిలులో

యోహాను **11**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.